


# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 30 జూలై 2026 పేజీలు : 04




ముదిగల్లులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

## డ్రైనేజీ, సీసీ రోడ్లతో ముదిగల్లుకు మరింత అభివృద్ధి

- కూటమి ప్రభుత్వ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లిన ఎమ్మెల్యే
- విద్యుత్ ప్రమాదంలో గాయపడిన బాలుడికి అండగా నిలిచి ఆర్థిక సాయం.
- తాగునీటి సమస్యల పరిష్కారానికి హామీ: కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూలై 29 (ప్రభాతవార్త): ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే కరపత్రాలను ఇంటింటికీ స్వయంగా వెళ్లి పంపిణీ చేశారు. గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి హామీ ఇవ్వడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలో నెలకొన్న ..మిగతా 3లో



## రాష్ట్రంలోని కరువు మండలాలు ప్రకటించాలి

- పంటల బీమా ప్రీమియం గడువును ఆగస్టు 31 వరకు పొడిగించాలి
- పంట రుణాలను రద్దు చేయాలి - సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య లేఖ

అనంతపురం, జూలై 29, (ప్రభాతవార్త బ్యూరో) ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని వర్షాభావ మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం లేఖ రాశారు. సాధారణంగా 225 మి.మీ. వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా కేవలం 104 మి.మీ. మాత్రమే కురిసిందని, రాష్ట్రవ్యాప్తంగా 56 శాతం వర్షపాతం లోటు నమోదైందని లేఖలో పేర్కొన్నారు. 26 జిల్లాల్లో 21 జిల్లాలు తీవ్ర వర్షాభావాన్ని ఎదుర్కొంటుండగా, 608 మండలాల్లో 249 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్‌లో 30.84 లక్షల హెక్టార్ల సాధారణ సాగుకు బదులుగా ఇప్పటివరకు కేవలం 16.35 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగు జరిగిందని, వరి, పత్తి, వేరుశనగ, కంది, మొక్కజొన్న, టమాటా తదితర పంటలు ఎండిపోతుండగా ఉద్యాన పంటలు కూడా తీవ్రంగా ..మిగతా 3లో

# డీఈఓ పోస్టు భర్తీలో అదే నిర్లక్ష్యం...!




- రెండు నెలలకు పైగా సెలవులోనే పాత డీఈఓ
- మళ్లీ ఆగస్టు 1 నుండి 15 వరకు సెలవు ను పొడిగించే ఆలోచన
- డీఈఓ లేక ఆగిన రూ.కోట్ల రూపాయల బిల్లులు
- ఇది అనంతపురం జిల్లా విద్యాశాఖలోని పరిస్థితి
- తాజాగా డీఈఓ పోస్టు భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించిన కమిషనర్

అనంతపురం న్యూటౌన్, జూలై 29 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టు ను రెగ్యులర్ గా లేదా ఎఫ్ఎసి తో భర్తీ చేయడంలో రాష్ట్ర విద్యాశాఖ అదే నిర్లక్ష్యం వహిస్తుంది. ఉన్న డీఈఓ మే 24 నుండి సెలవులో ఉన్నారు. తాజాగా ఆ సెలవును ఆగస్టు 1 నుండి 15 వరకు పొడిగించే ఆలోచనలో ఉన్నారు. దీంతో నెలలు తరబడి కీలకమైన ఫైల్స్ ఆగిపోయాయి.

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న ఎం. ప్రసాద్ బాబు అనారోగ్య సమస్యల కారణాలతో మే 24వ తేదీ నుండి జూలై31 వరకు విడతలవారీగా సెలవును పొడిగిస్తూనే ఉన్నారు. తాజాగా తన సెలవును ఆగస్టు1 నుండి 15వ తేదీ వరకు పొడిగిస్తున్నారు. అలా అప్పటికి 82 రోజులు అవుతుంది. ఎన్ని రోజులైనా అనంతపురం జిల్లాలో డీఈఓగా జాయిన్ కానని, ఇతర జిల్లాల్లో అవకాశం ఇస్తే అక్కడ డీఈఓ గా పని చేస్తానని, అవకాశం లేకపోతే ఏడిగానే పనిచేస్తానని డీఈఓ ఎం. ప్రసాద్ బాబు మంగళవారం సాయంత్రం వార్త కు తెలియజేశారు. ప్రస్తుతము అనంతపురం డిప్యూటీ డీఈఓ (ఎఫ్ఎసి)గా పనిచేస్తున్న విడపనకల్లు ఎంఈఓ 1 శ్రీనివాసరావుకు ఇన్చార్జి డీఈఓ గా బాధ్యతలు అప్పగించారు. మే 24 నుండి ఇప్పటివరకు మరొక అధికారికి జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడంతో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష కార్యాలయాల్లో పదుల సంఖ్యలోని కీలక ఫైల్స్ అన్ని ఆగిపోయాయి. ఒక జిల్లా అధికారి నెల రోజులు సెలవు పెడితే మరొక అధికారికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించాలి. లేదా రెగ్యులర్ జిల్లా అధికారిని నియమించాల్సిన బాధ్యత విద్యాశాఖ పై ఉంది. కానీ విద్యాశాఖ మాత్రం ..మిగతా 3లో



ఐసోలేషన్ వార్డులో చికిత్స పొందుతున్న బాధితురాలు

## అనంతలో కరోనా కలకలం...!

- తొలి కోవిడ్ 19 పాజిటివ్ కేసు నమోదు - అప్రమత్తమైన వైద్యాశాఖ
- గుంతకల్లు వృద్ధిరాలికి ఐసోలేషన్ చికిత్స

అనంతపురం క్రైమ్ జూలై 29 ప్రభాతవార్త

కరోనా మహమ్మారి మళ్ళీ జడలు విప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. దీంతో వైద్య, ఆరోగ్యాశాఖ అప్రమత్తమైంది. గతంలో దేశ వ్యాప్తంగా వేల మందిని పొట్టన పెట్టుకున్న కోవిడ్ రక్కసి చాప కింద నీరులా విస్తరిస్తోంది...ఏపీలో పదుల సంఖ్యలో కోవిడ్ కేసులు బలపడుతున్నాయి. దేశ వ్యాప్తంగా వందల సంఖ్యలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఇందులో భాగంగానే అనంతపురం జిల్లాకు కూడా కరోనా మహమ్మారి పాకింది. తాజాగా జిల్లాలోని గుంతకల్లు పట్టణానికి చెందిన ఓ 65 ఏళ్ల వృద్ధురాలికి కరోనా పాజిటివ్ గా ధ్రువీకరణ అయ్యింది. గత మూడు రోజులుగా తీవ్ర జ్వరం, దగ్గు, తలనొప్పి, తదితర సమస్యలతో గుంతకల్లులోని ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్ళింది. కరోనా లక్షణాలపై అనుమానం వచ్చిన వైద్యులు కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్ చూసిన వైద్యులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. కోవిడ్ పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. దీంతో అప్రమత్తం అయిన ఆసుపత్రి వర్గాలు తగిన చర్యలు తీసుకున్నారు. వెంటనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోవిడ్ ఐసోలేషన్ వార్డు కు ఆమెను తరలించారు. కోవిడ్ కు సంబంధించిన వైద్య సేవలు అందిస్తున్నారు. కరోనా లక్షణాలు ఉంటే భయపడకుండా సమీప ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి పరీక్షలు చేసుకోవాలని సూచిస్తున్నారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం



కనేకల్ ఎస్ఎస్ ట్యాంక్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

రాయదుర్గం జూలై 29 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసానిచ్చారు. ఎల్ నినో ప్రభావం వల్ల తాగునీటి అవసరాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణానికి తాగునీటిని సరఫరా చేస్తున్న కనేకల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తులో తాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ముఖ్యంగా జిల్లాకు సాగు, తాగునీటికి ప్రధాన ఆధారమైన తుంగభద్ర ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టుకు చేరాల్సిన నీటి ప్రవాహం తగ్గిందన్నారు. అందువల్లే ప్రస్తుత ఏడాది ఆయకట్టుకు సాగునీరు ఇవ్వడంలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 36 టీఎంసీల నీటి నిల్వ ఉన్నందున, అత్యంత జాగ్రత్తగా తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం రాయదుర్గం పట్టణ అవసరాలకు సుమారు 35 రోజులకు సరిపడా నీరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో అందుబాటులో ఉందన్నారు. ఈలోగా తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ ఉన్న నీటిని ఆగస్టు 1వ తేదీ నుంచి విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి ముందుగానే నీటిని విడుదల చేయాలని ప్రతిపాదించినప్పటికీ, కర్ణాటక పరిధిలో నీటిని తీసుకునే విషయంలో అక్కడి అధికారులు సుముఖంగా లేకపోవడంతో ఆగస్టు 1వ తేదీ నుంచి నీటిని విడుదల చేసుకునేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తద్వారా నీటి సరఫరాలో వృథాను తగ్గించడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి నీటిని విడుదల చేసిన తర్వాత ఐదారు రోజుల్లో బొమ్మనహాల్ సరిహద్దుకు నీరు చేరే అవకాశం ఉందన్నారు. అక్కడి నుంచి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు నీటిని పంపింగ్ చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం రాయదుర్గం పట్టణానికి సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈలోగా హెచ్ఎల్‌సీ నుంచి కూడా నీటిని తీసుకురావడానికి అవకాశం లభిస్తుందని ఆయన వివరించారు. అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను సమన్వయం చేసుకుంటూ పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ తాగునీటి విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి కోసం పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ కౌన్సిలర్ నటకశాల హనుమంతు, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజారి శివ, కిరణ్, వేణు, ఆటో వెంకటేశులు, ఎల్లప్ప, నాయకులు తిప్పేస్వామి, అన్నే బసవరాజు, వీరేశ్, బేకరీ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోటను జాతీయ స్థాయి వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి

- కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి

అనంతపురం, జూలై 29 ప్రభాతవార్త బ్యూరో



పురావస్తు శాఖ అధికారులకు వినతిపత్రం అందించి వివరిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ వాల్మీకి జిల్లాలోని చారిత్రాత్మక గుత్తి కోటను దేశంలోనే ప్రముఖ వారసత్వ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఢిల్లీలో గల భారత పురావస్తు శాఖ ఏఎస్ఐ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్‌కి, అలాగే జాతీయ స్మారక చిహ్నాల ప్రాధికార సంస్థ డైరెక్టర్ కల్నల్ సవ్యసాచి మర్వాహని కార్యాలయంలో కలిసి, గుత్తి కోట సమగ్ర పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు, అభ్యంతర రహిత ధృవీకరణ మంజూరు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, జిల్లా పర్యాటక మండలి సంయుక్తంగా రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గుత్తి కోటలో పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, కోట చారిత్రక వైభవాన్ని పరిరక్షించే విధంగా అభివృద్ధి చేపట్టనున్నట్లు ఎంపీ వివరించారు. ప్రాజెక్టులో భాగంగా జాతీయ రహదారి-44 నుంచి గుత్తి కోట వరకు రహదారి అభివృద్ధి, ప్రధాన ప్రవేశ ద్వారం నిర్మాణం, లేజర్ షో, గోకర్ట్, హార్స్ రైడింగ్, పార్కింగ్ సౌకర్యాలు, పాదచారుల మార్గాలు, రాతి మెట్లు, భద్రతా హ్యాండ్‌రైల్స్, సావనీర్ షాప్‌లు, మరుగుదొడ్లు, రెస్టారెంట్లు, చిన్నారుల వినోద ప్రాంతం వంటి పర్యాటక సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా గుత్తి కోటకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించడంతో పాటు, వారసత్వ పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అనంతపురం జిల్లాలో పర్యాటక రంగానికి కొత్త ఊపు వస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, ఈ ప్రతిష్టాత్మక వారసత్వ పరిరక్షణ మరియు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించేందుకు సహకరించాలని సంబంధిత కేంద్ర సంస్థలను ఎంపీ కోరారు.

## ఢిల్లీలో కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నని కలసిన ఎంపీ బి.కె పార్థసారథి

పార్లమెంట్ పరిధిలోని రైల్వే సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరిన ఎంపీ

పెనుకొండ జూలై 29 ప్రభాతవార్త



కేంద్ర రైల్వేసహాయ మంత్రి సోమన్నను కలిసిన ఎంపీ బీకే పార్థసారథి

ఢిల్లీలో కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రైల్వే ప్రయాణికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, రవాణా సౌకర్యాల మెరుగుదలే లక్ష్యంగా హిందూపురం పార్లమెంట్ ప్రజల అవసరాలు, ప్రయాణికుల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని పలు కీలక రైల్వే సేవలు, నూతన స్టాపేజీలు, రైళ్ల పునరుద్ధరణపై చర్చించి మంత్రి సోమన్నకు ఎంపీ బీకే పార్థసారథి వినతిపత్రం సమర్పించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా బెంగళూరు విజయవాడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించాలని, కార్నాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నగరాల మధ్య వేగవంతమైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు బెంగళూరు నుండి విజయవాడకు వయా హిందూపురం, అనంతపురం, మార్కాపురం, నరసరావుపేట, గుంటూరు మీదుగా నూతనంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ఖ సర్వీసును వెంటనే ప్రారంభించాలని. ఈ మార్గంలో ప్రతిరోజూ ప్రయాణించే వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పెనుకొండ జంక్షన్‌లో కీలక రైళ్లకు నిలుపుదల (స్టాపేజ్) అవసరమని చారిత్రకంగా, పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పెనుకొండ జంక్షన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం కుర్లా ఎక్స్‌ప్రెస్ (11013/11014 ), బసవ ఎక్స్‌ప్రెస్ (17307/17308) రైళ్లకు నిలుపుదల కల్పించాలని కోరారు. స్థానిక కియా పరిసర ప్రాంత ఉద్యోగులు, ప్రజలకు ఈ స్టాపేజీలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని వివరించారు. కొండవీడు ఎక్స్‌ప్రెస్ రోజువారీ (డైలీ) నిర్వహణ చేయాలని, ప్రస్తుతం వారంలో కొన్ని రోజులు మాత్రమే నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రయాణికుల నుండి విపరీతమైన డిమాండ్ ఉందని, దీనిని ప్రతిరోజూ ( నడిపేలా చర్యలు తీసుకోవాలని రైల్వే సహాయ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని తెలిపినట్లు తెలిపారు.

## నేడు శ్రీసత్యసాయి జిల్లాలో వైసిపి పాదయాత్ర

- హంద్రీనీవా కెనాల్‌పై పాదయాత్ర

అనంతపురం, జూలై 29 ప్రభాతవార్త బ్యూరో



రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టాలని హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని పెంచాలని, హంద్రీనీవా కాలవ లైనింగ్ పనులలో జరిగిన అవినీతి పనులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లా సికెపల్లి మండలం న్యామద్దెల నుంచి గురువారం పాదయాత్రకు సన్నాహాలు చేస్తోంది. వైసిపి తరుపున శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తలు, ఇతర ముఖ్య నాయకులు ఈ పాదయాత్రలో పాల్గొనే విధంగా వైసిపి ప్రయత్నాలు చేస్తోంది. వైసిపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్, రాప్తాడు నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తదితర నాయకులు ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ పాదయాత్రలో రాప్తాడు నియోజక వర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చే విధంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో సాగునీటి సౌకర్యాలు పెంపొందించే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిలిపి వేయడం అన్యాయమని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ప్రాజెక్టును తాకట్టు పెట్టారని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎక్కువ భాగం పూర్తి అయినందున ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముందుకు తీసుకెళ్లాలని వైసిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 6,300 క్యూ సెక్కుల స్థాయికి పెంచేందుకు వైసిపి ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేస్తే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ఆ ఉత్తర్వులను రద్దు చేసిందని వెల్లడి స్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో సాగునీటి సౌకర్యాలు పెంపొందించేందుకు ప్రధాన కాలువ సామర్థ్యాన్ని పెంచాలని వైసిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా రాప్తాడు నియోజకవర్గం సికె పల్లి మండలం, న్యామద్దెల వద్ద జరిగే పాదయాత్ర కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని వైసిపి శ్రీ సత్యసాయి జిల్లా నేతలు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కర్నూలు జిల్లా వైసిపి అధ్యక్షులు ఎస్‌వి.మోహన్‌రెడ్డి, నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు హాజరయ్యే అవకాశం ఉందని వైసిపి వర్గాలు చెబుతున్నాయి.

## రెండేళ్లలో ఒక కుటుంబానికి రూ.7.60లక్షల లబ్ధి

- మా ప్రభుత్వం అందించే సంక్షేమానికి ఇంతకన్న నిదర్శనం ఏం కావాలి..
- ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సునీత..



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, జూలై 29 ప్రభాతవార్త బ్యూరో

రెండేళ్లలో కేవలం 2 పథకాలకే ఒక కుటుంబానికి రూ.7.60లక్షలు, మరో కుటుంబానికి రూ.4.12లక్షలు అందించామని.. ఈ ప్రభుత్వం అందించే సంక్షేమానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వైసీపీని ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో కూటమి ప్రభుత్వం 2ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాప్తాడుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు కూటమి నాయకులు, పార్టీ శ్రేణులతో పాటు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గురుపౌర్ణమి సందర్భంగా ఆమె సాయినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాను దర్శించుకున్నారు. అనంతరం బీసీ కాలనీలో ఇంటింటా ప్రచారంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. గుడ్లు, పౌష్టికాహారం ఎలా అందుతోందని ఆరా తీశారు. దండు నాగేంద్రమ్మ తల్లి వట్టే రామక్క అనారోగ్యంతో, వయసు రీత్యా మంచానికి పరిమితమవగా ఆమెకు ప్రతి నెల రూ.15 వేల, దండు నాగేంద్రమ్మ కుమారుడు దండు జగన్ మతిస్థిమితం లేకపోవడంతో ప్రతి నెల రూ.15 వేల ప్రకారం ఇద్దరికీ కలిపి ఒక సంవత్సరానికి 3లక్షల 60 వేల రూపాయలు ప్రకారం రెండేళ్లలో 7లక్షల 20వేలు అందిందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ప్రతి సంవత్సరం 20 వేల ప్రకారం రెండేళ్లలో 40వేలు ఇలా మొత్తం రూ.7.60లక్షలు లబ్ధి చేకూరిందని స్థానిక నాయకులు తెలిపారు. అలాగే వరలక్ష్మి కుమారుడు ప్రణవ్ పుట్టుకతోనే వైకల్యంతో జన్మించగా ఆ అబ్బాయికి ప్రతి నెల 15 వేలు చొప్పున సంవత్సరానికి 1లక్ష 80 వేలు ఈ రెండేళ్లలో 3లక్షల 60వేల రూపాయలు, కుటుంబంలో ఇద్దరు పిల్లలుండగా తల్లికి వందనం కింద 26వేలు చొప్పున అనగా రెండేళ్లకు 52 వేల రూపాయలు ప్రకారం మొత్తం రూ.4.12లక్షల లబ్ధి చేకూరిందన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. మేము మాటలు చెప్పమని, నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు చెప్పారు. రాప్తాడు సమీపంలో జాకీ స్థానంలో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. త్వరలోనే మార్కెట్ యార్డును కూడా నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే శ్రీ పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి 2కోట్ల 86లక్షలు, ఆత్మకూరు మండలం సనప గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి 1కోటి 14లక్షలు దేవదాయ శాఖ నుంచి మొత్తం 4కోట్లు నిధులు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో 20 శాతం నిధులు ఆయా దేవాలయాలనుంచి చెల్లించాల్సి ఉంటుందని.. దాతలు సహకరించి ముందుకు రావాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.



అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## కోర్టు మెట్లెక్కిన సత్రం సమస్య

- 13 మంది బాధ్యులకు, ముగ్గురు అధికారులకు కోర్టు తాఖీదులు
- సత్రం ధ్వంసంపై బాధ్యులు, బాధితుల మధ్య వివాదం.



రాయలచెరువులో వివాదాస్పదంగా మారిన సత్రం స్థలం

యాడికి(తాడిపత్రి), జూలై29, ప్రభాతవార్త

మండల పరిధిలోని రాయలచెరువు-నగరూరు రోడ్డులో విలువైన సత్రం స్థల సమస్య ఎట్టకేలకు తాడిపత్రి కోర్టు మెట్లెక్కింది. సత్రాన్ని నేలమట్టం చేసినట్లు భావిస్తున్న 13 మంది బాధ్యులను, ఫిర్యాదు చేసినా బాధ్యులపై చర్యలు తీసుకోని ముగ్గురు అధికారులను ప్రతివాదులుగా చేర్చిన ఈ సత్రం స్థల బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 22న తమ స్థలంలోని సత్రాన్ని ఎలాంటి సంబంధం లేని అధికార పార్టీకి చెందిన 13 మంది వ్యక్తులు దౌర్జన్యంగా కూల్చేశారని బాధితులు యాడికి తహసీల్దార్‌కు, పోలీసులకు, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు సదరు స్థలం నిర్ధారణ అంశంలో ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ కాలయాపన చేయడం, బాధ్యులపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో బాధితులైన చాగంటి వెంకటరమణ మూర్తి, చాగంటి వెంకట కృష్ణమోహన్‌లు తాడిపత్రి న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలు చేశారు.

అధికార పార్టీకి చెందిన గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అధికారాన్ని అనుకూలంగా మార్చుకొని సదరు స్థలంలో ఉన్న సత్రాన్ని కూల్చారని. 70 ఏళ్లకు పైగా గ్రామ పంచాయతీ కేటాయించిన ఇంటి నంబరు 3-138-ఎ గా సత్రాన్ని అనుభవిస్తున్నామనే తదితర వంశపారంపర్యంగా వస్తున్న ఆధారాలను కోర్టుకు సమర్పించి బాధ్యుల నుంచి రక్షణ కల్పించేలా 'ఇంజంక్షన్ ఆర్డర్ ఇవ్వాలంటూ కోర్టును వేడుకున్నట్లు బాధ్యులకు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. 2026 సెప్టెంబరు 30వ తేదీన తమ వద్ద ఉన్న ఆధారాలను తీసుకొని ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాలంటూ ప్రతివాదులైన 16 మందికి బుధవారం కోర్టు తాఖీదులు జారీ చేసింది. తాడిపత్రి కోర్టు తాఖీదులు జారీ చేసినవారిలో వేలూరు రంగయ్య, మదమంచి శివప్రసాద్ నాయుడు, మదమంచి రాఘవేంద్ర, పరిమి చరణ్ కుమార్, అమిలినేని శ్రీధర్ నాయుడు, మాదాల ప్రసాద్ నాయుడు, మాదాల రాజశేఖర్, వేలూరు వినయ్‌కుమార్, మంగళ గురప్ప, మోటుపల్లి రామానాయుడు, అమిలినేని వెంకటనారాయణ, జాఫర్ బాషా, మోటుపల్లి రంగనాథ్ చౌదరి, యాడికి తహసీల్దార్, రాయలచెరువు పంచాయతీ కార్యదర్శి, యాడికి సీఐలు ఉన్నారు. సదరు సత్రం స్థలం బ్రాహ్మణులకు సంబంధించినది కాదనే ఆధారాలను కోర్టుకు హాజరయ్యే నాటికి ప్రతివాదులు సమర్పించాల్సి ఉంటుంది. అయితే రెవెన్యూ, పంచాయతీ అధికారులు సదరు వివాదాస్పద స్థలం ఎవరిదనే స్పష్టతను అయిదు నెలలు కావస్తున్నా తీసుకురాలేకపోవడం గమనార్హం.

అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పర్యవేక్షించాలి
గ్రామీణ విద్యార్థుల్లో వెలుగులు నింపిన ప్రదీప్ శాస్త్రి
4 >>

# వైభవంగా గురు పౌర్ణమి




ప్రత్యేక అలంకరణలో దత్తాత్రేయ స్వామి , షిరిడి సాయినాథుడు

హిందూపురం, జులై 29 ప్రభాతవార్త



హోమాల్లో పూర్ణాహుతి

గురు పౌర్ణమి సందర్భంగా హిందూపురంలోనే పలు ఆలయాల్లో వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి గుడ్డం శ్రీ రంగనాథ స్వామి దేవాలయ ప్రాంగణంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామి వారికి విశేషాలు అభిషేకాలు అలంకరణ నిర్వహించారు అర్చకుల గోవింద శర్మ ఆధ్వర్యంలో హోమాలను నిర్వహించి పూర్ణాహుతి చేశారు తదుపరి భక్తులకు అన్న సంతర్పణ చేశారు. విశ్వ హిందూ పరిషత్ నాగరాజు ప్రసాద్, వైటీ శ్రీనివాసులు, బిజెపి టీకే బాబు, కట్ల వెంకటేష్, ఆర్టీసీ జగదీష్, నిమ్మకాయల రాము మొదలగువారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నానెప్ప నగర్ లోని షిరిడి సాయి ఆలయం నందు విశేష అలంకరణ చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలుచోట్ల ఉన్న శిరిడి సాయి ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

# అదుపు తప్పి 108వాహానం బోల్తా ఇరువురికి తీవ్ర గాయాలు.

బ్రహ్మసముద్రం జులై 29 ప్రభాతవార్త



అదుపుతప్పి గుంతలో పడిన 108 వాహానం

బ్రహ్మసముద్రం మండల కేంద్రంకు రెండు కిలోమీటర్ల దూరంలో 108వాహానం అదుపుతప్పి బోల్తా పడి ఇరువురికి గాయాలయ్యాయి వి వరలలోకి వెళితే ఈ మధ్యాహ్నం చెలిమేపల్లి గ్రామాము నుండి కళ్యాణదుర్గ మునకు గొల్లబసమ్మ అను మహిళను ప్రసవనిమిత్తం కలిసనదుర్గం ఆర్ డి టి వైద్యశాలకు తీసుకెళ్తుండగా అదుపు తప్పి బోల్తా పడింది.సదరుమహిళ బసమ్మకు తలకు గాయం కాగా తనతో వస్తున్న తల్లి సరస్వతికి చెయ్యి విరిగింది.. అందులోని డ్రైవర్ హిషక్. ఈ ఎంటి. అంజి కి స్వల్పగాయలు కాగా హుటాహుటిన మరొక్క 108నందు కల్యాణ ద్ధుర్గనకు తరలించారు.

# పీఆర్సీ ని తక్షణమే ప్రకటించాలి..

## ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్




సభ్యత్వ నమోదు చేపడుతున్న ఉపాధ్యాయులు

కంబదూరు, జూలై 29, ప్రభాత వార్త

ఉద్యోగులకు కొత్త పీఆర్సీ ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, లేదంటే 30 శాతం మధ్యంతర భృతి (ఐ ఆర్) ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కంబదూరు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షుడు మంగళకుంట నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి. అక్కులన్న ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం తొలి రోజే 90 మంది సభ్యులు నమోదు చేసుకోవడం విశేషమని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, గౌరవ అధ్యక్షుడు భువనేంద్ర, సీనియర్ నాయకులు బి. వెంకటేశులు, బి. తిమ్మప్ప, బి. బొమ్మయ్య, ఉపాధ్యాయులు గులగాని, విశ్వనాథ్, శంకర్ నారాయణ, బి. సుధాకర్, తిరుపాలు, వీరాంజి, మంజునాథ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం

- ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రమాదం
- కౌలుకు చేసిన మిరపచేను పరిశీలించి వెళుతుండగా ఘటన



ఘటనా స్థలంలో కురుబ శివశంకర్ మృతదేహం



కురుబ శివశంకర్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త

కౌలుకు చేసిన చేనును పరిశీలించి తిరిగి స్వగ్రామానికి వెళుతూ ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో కురుబ అయ్యన్నగారి శివశంకర్ (42) అనే రైతు దుర్మరణం పాలైన ఘటన ఉరవకొండ పట్టణ శివారు పీసీ ప్యాపిలి గ్రామ సమీపంలో బుధవారం మధ్యాన్నం చోటు చేసుకుంది. మృతుని బంధువులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే... గుంతకల్లు మండలం పులగుట్టపల్లి గ్రామానికి చెందిన శివశంకర్‌కు గ్రామంలో గ్రామంలో 4 ఎకరాల భూమి ఉండగా అందులో బోర్లు ఎండిపోవడంతో ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలో 3 ఎకరాలను కౌలుకు తీసుకొని అందులో మిరప సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఉదయం గ్రామానికి వచ్చి పంటను పరిశీలించి తన ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి తిరుగు పయణమయ్యాడు. విపరీతమైన గాలికి పీసీ ప్యాపిలి గ్రామ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడగా అమాంతం ఎరిగిపడ్డ శివశంకర్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సునీత, కుమార్తె ధనలక్ష్మి, కొడుకులు గణేష్, నిఖిల్ ఉన్నారు. ఘటన జరిగిన వెంటనే స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న ఉరవకొండ పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య సునీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా శ్రీ వేద మహర్షి జయంతి వేడుకలు



వేద మహర్షి వేడుకల్లో ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం జూలై 29 ప్రభాతవార్త

రాయదుర్గం బెస్త సంఘం ఆధ్వర్యంలో వేద మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీ డీజె సౌండ్‌లతో, జయజయధ్వానాలతో లక్ష్మీ బజార్, వినాయక సర్కిల్ మీదుగా సీతారాముల కళ్యాణ మండపం వరకు చేరుకుంది.ర్యాలీ అనంతరం సీతారాముల కళ్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయనకు బెస్త సేవా సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ బెస్త సమాజం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బెస్త కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీ వేద మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఐక్యత, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్ మరియు జిల్లా గౌరవ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం జిల్లా అధ్యక్షులు చాపల హరి,జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా ట్రెజరర్ గిరి జిల్లా కమిటీ సభ్యులు రాజు, రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్ నాగరాజు , మండల, పట్టణ నాయకులు, పెద్దలు, యువకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో బెస్త కులస్తులు పాల్గొన్నారు.

# గురువుకు విద్యార్థులు పాదాభివందనం



గురువుల చిత్రపటానికి పూలమాలవేసి పూజలు జరుపుతున్న దృశ్యం

డి.హిరెహాళ్ జులై 29 ప్రభాతవార్త



గురువుకు వందనం చేస్తున్న విద్యార్థులు

బాలమేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువుకు పాదాభి వందనంచేసి గురు పౌర్ణమి వేడుకలను ఘనంగ జరుపు కొన్నారు. బుధవారం డి.హిరెహాళ్ మండలం బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ పాఠశాల కరస్పాండెంట్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు గురువు, వినాయకుడు చిత్రపటంతో కూడిన చిత్రపటానికి పూలమాలవేసి సాంప్రదాయబద్ధంగ గురుపూర్ణిమ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మంగళ వాయిద్యాలు, అక్షింతలు పూల వర్షం మధ్య భక్తి, శ్రద్ధలతో ఉపాధ్యాయుల ను పాఠశాలలోకి ఆహ్వానించి గురుపూర్ణిమ పూజలు నిర్వహించారు. అనంత రం ఆ పాఠశాల లో తరగతుల వారీగా విద్యార్థులు వారి ఉపాధ్యాయుల పాదాలను గంగాజలంతో అభిషేకించి పసుపు, కుంకుమ, పూలతో అలంక రించి గురువుల యొక్క ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో తెలుగు ఉపా ధ్యాయురాలు శ్యామల మాట్లాడుతూ రెడ్డి మాసంలో వచ్చే పౌర్ణమిని గురుపూర్ణిమ, వ్యాసపూర్ణిమగ నిర్వహించుకుంటామని ఆమె విద్యార్థులకు సూచించారు. భారతీయ సనాతన ధర్మంలో గురు శిష్యుల బంధానికి ఒక విశిష్టమైన గుర్తింపు ఉందని గురుపూర్ణిమ రోజు ఉపాధ్యాయులు, విద్యార్థు లు కలిసి ప్రయాణం చేయగలుగుతున్నామంటే దానికి గత జన్మ రుణాను బంధ కర్మ ఫలితమే ఈ గురుపూర్ణిమని ఆమె చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ప్రతి గురువు పట్ల గౌరవం, భక్తి భావంతో మెలగాలని ఆమె సూచించారు. గురు, శిష్యుల కరెస్పాండెంట్ మాట్లాడు తూ అజ్ఞానం అనే చీకటి నుండి విజ్ఞానం అనే వెలుతురు వైపు తీసుకు వెళ్ళగలిగే అక్షర జ్ఞాని గురువున్నారు. అలాంటి గురువుల పట్ల ప్రతి విద్యార్థి తమ గుండెల్లో భక్తి, గౌరవంతో ఆరాధించుకోగలిగితే వారి జీవితం దేదీప్య మానంగా వెలుగొందుతుందని ఆయన తెలిపారు. అలాగే ప్రతి వ్యక్తి పరిపూ ర్ణ మానవునిగ రూపొందాలంటే ఒక గురువు సహచర్యం చాలా అవసరమని, గురువు లేనిదే ఏ వ్యక్తి కూడా పరిపూర్ణుడు కాలేడని లాంటి గురువు పట్ల ప్రతి ఒక్కరు గౌరవంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు.

# ప్రధానిని విమర్శించే స్థాయి జగదీష్‌కు లేదు

గుత్తి, జూలై 29 ప్రభాతవార్త



నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని విమర్శించే స్థాయి సిపిఐ నాయకుడు జగదీష్‌కు లేదని బిజెపి నాయకులు విమర్శించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కన్వీనర్లు వెంకప్ప, బాబయ్య రాయల్, కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, నూర్‌హసన్‌బాషా, తదితరులు మాట్లాడుతూ జగదీష్ మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా వుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఈరోజిరావు, బావిగడ్డ ఓబులయ్య, మూలింటి బాలకృష్ణ, నారాయణ, మనోజ్, కరీం, భాస్కర్, తిమ్మప్ప, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అందరికి టిడిపితోనే అండ



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

చిలమత్తూరు, జూలై 29 ప్రభాతవార్త

అందరికి టిడిపిలోనే అండ అని మండల కన్వీనర్ శ్రీనివాస్, టిడిపి నాయకులు గౌరీశంకర్, లక్ష్మినారాయణయాదవ్‌లు పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు బుధవారం చిలమత్తూరు మండల కేంద్రంలోని 230, 231 బూత్‌ల పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమల గురించి ప్రజలకు తెలియచేసేందుకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాస్, టిడిపి నాయకులు గౌరీశంకర్, లక్ష్మినారాయణయాదవ్, యూనిట్ ఇన్‌చార్జ్ ఎన్‌బికె మూర్తి, బూత్ కన్వీనర్ నాగరాజు, గౌస్‌బాషా, శివప్ప, బాలరాజు, ఆంజనేయులు, కదిరప్ప, ప్రవీణ్‌రెడ్డి, ఫజ్లు, బాబు, శ్రీనివాస్, మంజునాథ్, రమేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై జగన్ కుట్రలు

## వెంకటరెడ్డిపల్లిలో ఇంటింటికి టిడిపిలో పాల్గొన్న మంత్రి సవిత



ఇంటింటికి టిడిపిలో పాల్గొన్న మంత్రి సవిత

పెనుకొండ జులై 29 ప్రభాతవార్త



గురుపౌర్ణమి సందర్భంగా పూజలు చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి పల్లి లో బుధవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి రెండేళ్ల తెలుగుదేశం పార్టీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాలు గురించి మంత్రి సవిత ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ ఎన్నో కుట్రలు పన్నారని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ఉండేలా మొదటి కోర్టులో కేసులు వేశారని,ఇప్పుడు అక్రమాలు జరిగాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ,సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. మెగా డీఎస్సీ గురించి జగన్ కు మాట్లాడే నైతిక హక్కు జగన్ లేదన్నారు. ఆరోపణలు చేయడం కాదని చేతనైతే తప్పులు జరిగినట్లు నిరూపించాలని, విషం కక్కడం మానుకోవాల ని హితవు పలికారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి పల్లిలో బుధవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం వ్యక్తమవుతోందన్నారు.ఆది నుంచి జగన్ కుట్రలు చేస్తున్నారని 16 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ పోస్టులు అందజేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మెగా డీఎస్సీ నిర్వహించారని మంత్రి సవిత తెలిపారు. జగన్ కు మెగా డీఎస్సీ నిర్వహించడం ఇష్టం లేదన్నారు. తొలుత కోర్టుల్లో కేసులు వేసి, డీఎస్సీని అడ్డుకోడానికి కుట్రలు పన్నారన్నారు. ఆ కుట్రలను అధిగమిస్తూ కోర్టు నుంచి అనుమతులు తీసుకుని మంత్రి నారాలోకేశ్ పకడ్బందీగా మెగా డీఎస్సీ నిర్వహించారన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా 16 వేల మందికి ఉపాధ్యాయ పోస్టులు అందించారన్నారు.జగన్ కు చేతనైతే... రుజువులు చూపించాలని సవాల్ విసిరారు. ఏటా జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ, అమరావతి, పోలవరం నిర్మాణం, సంపూర్ణ మద్యపాన నిషేధం.ఇలా ఎన్నో హామీలిచ్చి ప్రజలను, యువతను, అన్ని వర్గాల ప్రజలకు జగన్ మోసం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, స్థానిక కౌన్సిలర్ ఎస్ ఎస్ గిరి, మాజీ సర్పంచ్ దత్తారెడ్డి, టిడిపి నాయకులు త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, ఎగువగడ్డ కృష్ణమూర్తి,రియాజ్, హుజూర్, రఘువీర చౌదరి, రమణమ్మ, శాపురం రాము, సుబ్రహ్మణ్యం, సోము, ప్రభంజన్ స్వామి, బిజెపి నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు, మేకల రవి, హనుమంతు, జనసేన నాయకురాలు శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం

## ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 29, ప్రభాతవార్త ప్రతినిధి



సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ లు



హాజరైన సంబంధిత శాఖ అధికారులు

మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల పంపిణీ, వినియోగాన్ని అరికట్టడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. యువత మరియు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీరైల్వే శాఖ అధికారులు, రైల్వే పోలీస్ , సివిల్ పోలీసు విభాగాలతో ఎన్కార్డ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, రైళ్ల ద్వారా జరిగే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టేందుకు సంయుక్త తనిఖీలు చేపట్టాలని, నిఘాను తీవ్రతరం చేయాలని ఆదేశించారు."నశాముక్త విద్యాలయ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మరియు 2026-29 త్రివత్సర కార్యాచరణ ప్రణాళిక అనుసరించి విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలల నిర్దేశిత పరిధిలో గుట్కా, సిగరెట్లు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయాలను పూర్తిగా నిరోధించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ , పాలిటెక్నిక్ కళాశాలలు సోషల్ మీడియా వేదికగా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకోండి రహదారులపై ప్రమాదాలు జరగకుండా ముందస్తు సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, గత సమావేశంలో చర్చించిన విధంగా కింది ప్రాంతాలలో తక్షణమే రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్, తగినంత లైటింగ్ మరియు సోలార్ బ్లింకర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా సైన్ బోర్డులు, వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోకుండా ఉండటానికి హెల్మెట్ ధారణను తప్పనిసరి చేయాలన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించేలా పోలీసులు, రవాణా శాఖ అధికారులు క్రమం తప్పకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిటిఓ కరుణ సాగర్, పోలీస్, రవాణా , ఎన్ హెచ్ ఎఐ , ఆర్ అండ్ బి వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా, మెగా డ్రిప్ ఇరిగేషన్‌పై ఆగస్టు 1న రౌండ టేబుల్ సమావేశం

## -విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి

ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త

హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల ఏర్పాటు, మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి ఉరవకొండ, బెలుగుప్ప, కూడేరు మండలాల రైతులకు సాగునీటిని అందించాలన్న డిమాండ్‌తో ఆగస్టు 1వ తేదీన ఉదయం 10 గంటలకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఉరవకొండలోని పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బి.కేశవరెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలోని మండలాల గుండా పారే హంద్రీనీవా ప్రధాన కాలువకు డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలను ఏర్పాటు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా శ్రీశైలం జలాలు ప్రవహిస్తున్నా పిల్లకాలువలు లేని కారణంగా నేటికీ ప్రతిపాదిత ఆయకట్టుకు నీరు అందని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాల్లో 50వేల ఎకరాలకు పైగా నీటిని అందించడానికి చేపట్టిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని వెంటనే ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేసి అమలు చేయాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున హాజరవుతారన్నారు. రైతాంగానికి మేలు చేయాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పార్వతి ప్రసాద్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుల్తాన్, వజ్రకరూరు మండల కార్యదర్శి హసేన్‌భాష, ఉరవకొండ కార్యదర్శి మోహన్, నాయకులు బండయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



సాయినాథున్ని అలంకరించిన దృశ్యం



మహిళలు సాయిచరిత్ర పారాయణం చేస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 29 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని కోటకు వెళ్లే రహదారిలో వెలసిన షిరిడిసాయినాథుని దేవస్థానంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు గావించారు. షిరిడిసాయినాథుడి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై వేణుగోపాలస్వామి గుడి వరకు పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాదులకు రొట్టె, వంకాయ కూర ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మారెమ్మగుడిలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

## - ఆలయ చైర్మన్ దేవిస్వామి చేతుల మీదుగా...10 మంది వృద్ధులకు ఉచిత కంటి అద్దాలు



అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, జూలై 29 ప్రభాతవార్త

గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి గ్రామంలోని శ్రీమారెమ్మదేవి ఆలయంలో దాత చికెన్ షాప్ రమణ సహకారంతో శ్రీమారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 10 మంది వృద్ధులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. వృద్ధాప్యంతో కంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఈ సేవా కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ, పులేరు గ్రామానికి చెందిన కె. చలపతి హాజరై లబ్ధిదారులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీమారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజుస్వామి, ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, పుటక శంకర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, వృద్ధులు, భక్తులు, సేవా సంస్థల ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు దాత చికెన్ షాప్ రమణ, డాక్టర్ బి.దేవిరాజుస్వామి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తి, సేవ, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించిన ఈ కార్యక్రమం విశేష ఆదరణ పొందింది.

# భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

కళ్యాణదుర్గం, జూలై 29 ప్రభాతవార్త:



శ్రీ షిరిడి సాయిబాబా చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో బాబా విగ్రహాన్ని సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా చిత్రపటాన్ని పట్టణ వీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక శ్రీ సద్గురు అన్వరానంద బాబా ఆశ్రమంలో గురు పౌర్ణమి సందర్భంగా బాబా చిత్రపటాన్ని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు భజన కార్యక్రమాల్లో పాల్గొని గురువును స్మరించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కళకళలాడాయి.

# అనంతపురం డీఎస్పీగా ఎం.చంద్రశేఖర్

**అనంతపురం క్రైమ్ జూలై 29 ప్రభాతవార్త**



నూతన డిఎస్పి చంద్రశేఖర్

అనంతపురం నూతన డీఎస్పీగా ఎం. చంద్రశేఖర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి నుంచి బదిలీపై వచ్చిన ఆయన స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజలకు పోలీసు వ్యవస్థ పట్ల మరింత నమ్మకాన్ని కలిగిస్తామని స్పష్టం చేశారు.

**అనుభవజ్ఞుడైన అధికారి :**

నూతన డీఎస్పీ చంద్రశేఖర్ 1995 బ్యాచ్‌కి చెందిన అధికారి. అంతకుముందు 1992 నుంచి 1995 వరకు ఏపీ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఉద్యోగిగా సేవలు అందించారు. ఆ తర్వాత ఎస్ఐగా ఎంపికై ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల్లో సమర్థవంతంగా పనిచేశారు. 2010లో ఆయన సీఐగా పదోన్నతి పొందారు. అనంతరం తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో లా అండ్ ఆర్డర్ విభాగంతో పాటు సి.ఐ.డి విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన, మంగళగిరి నుంచి అనంతపురం బదిలీపై వచ్చి ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.

# ఘనంగా గురు వేద వ్యాస పౌర్ణమి వేడుకలు



శ్రీగురు వేద వ్యాస పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, జులై 29 ప్రభాతవార్త**

నగరంలోని నవోదయ కాలనీలో మత్స్యకార సంక్షేమ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీ గురు వేద వ్యాస పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఇంచార్జి చంద్రప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , బీసీ సంక్షేమ సంఘం, టీడీపీ రాష్ట్ర నాయకులు మేక చంద్రబాబు, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంగముని, బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు చేపల హరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేక చంద్రబాబు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, వేద సంప్రదాయాల పరిరక్షణలో గురు పరంపరకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు జస్వంత్ వ్యాస్, బెస్త సంఘం జిల్లా నాయకులు చెరుకు శ్రీనివాసులు, బెస్త నాగేంద్ర, బెస్త సంఘం నగర అధ్యక్షులు నాగరాజు, బీజేపీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ కాటమయ్య, 24 డివిజన్ ఇంచార్జి జగదీష్, 24 డివిజన్ యూనిట్ ఇంచార్జి బెస్త అశోక్, బీజేపీ యువ నాయకులు బెస్త రఘు, పవన్ కుమార్, జనసేన డివిజన్ ఇంచార్జ్ దర్వాజ బాషా, రామాంజనేయులు, ఆది నారాయణ, బ్యాంక్ శ్రీనివాసులు, దస్తగిరి, అశోక్, విజయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుపూజ, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### జెఎన్‌యు విద్యార్థి ఐషీ ఘోష్‌పై

# పోలీసుల అక్రమ నిర్బంధం ఖండించండి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త**

ఎస్ఎఫ్ఐ, సిఐటియు, కెవిపిఎస్ ఆవాజ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద నిరసన ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు వలి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ నాయకులు ఐషే ఘోషను అక్రమంగా అరెస్ట్ చేసేందుకు ఢిల్లీ పోలీసులు యత్నించారు. ఆమె కోసం మంగళవారం సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయం ఏకేజీ భవన్‌లోకి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రవేశించారు. అదే సమయంలో అక్కడే ఉన్నా ఎంపీ జాన్ బ్రిట్టాస్ పోలీసులను చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ చట్ట విరుద్ధ చర్యలను ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తోందని, న్యాయం, విద్యాహక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, సిఐటియు ఆవాజ్ తన సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తోందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.వి నాయుడు, సిఐటియు ట్రెజరర్ నాగమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమెల గిరి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి శివ, సిఐటియు గోపాల్, వేంకట నారాయణ, ఓబులేసు, ఇస్మాయిల్, ఏటీఎం నాగరాజ్, లక్ష్మినరసమ్మ, సంసిద్, పిఎన్ఎమ్ నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, వంశీ, గణేష్, సాయి పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవం



గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్న భక్తులు

**బుక్కరాయసముద్రం జూలై 29 ప్రబాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మినారాయణస్వామి గుడి ఆవరణంలో గల కళ్యాణ మండపంలో గురుపౌర్ణమి మహోత్సవం,శ్రీ షిరిడిసాయిబాబా సేవాశ్రమము వ్యవస్థాపకులు శ్రీ అమ్ముల సాంబశివారావు సూసించిన పద్ధతిలో గురుపౌర్ణమి మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం కాకడ హారతి,సుప్రభాతం,అభిషేకం,శ్రీ సాయి సత్య వ్రతములు నిర్వహించడం జరిగింది.సాయింత్రం బాబా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సాయి పురోహితు రంగనాయకులు,గ్రామ యూనిటన ఇన్‌చార్జి కొండమీద రాయుడు, సాయి పేవకులు ధనుంజయ, వెంకటనారాయణ, రాజశ్రీ, సువర్ణ,నారాయణమ్మ,మాధవి, అలివేలమ్మ,తోపాటు సాయి భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేర్లు మార్చడం తప్ప మీరు ఇచ్చిన పథకం ఒక్కటైనా ఉందా..

**- డీఎస్సీపైనే కాకుండా రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధంగా ఉన్నాం..**

**- ఎమ్మెల్యే దగ్గుపాటి సవాల్‌కు సాకే చంద్ర ప్రతిసవాల్..!**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్

**అనంతపురం సిటీ, జులై 29 ప్రభాతవార్త**

కూటమి రెండేళ్ల పాలనలో వైసిపి పథకాలకు పేర్లు మార్చడం తప్పా మీరిచ్చిన ఒక్క కొత్త పథకం అయినా ఉందా, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ప్రజల్లోకి వెళ్తుండటంతో వాటిని డైవర్ట్ చేయడం కోసం వైసిపి డిఎస్సీ నియామకాలపై నిరసనలు చేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ఖండించారు. వైసిపి హయాంలో అమ్మఒడి అందిస్తే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అని పేరు మార్చిందని, వైసిపి హయాంలో రైతు భరోసా అందిస్తే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అంటూ పేరు మార్చిందని ఇలా ప్రతి పథకానికి పేర్లు మార్చడం తప్పా కొత్త పథకం ఏదైనా అందించారా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా డిఎస్సీ నియామకాలకు సంబంధించి వైసిపి హయాంలో 6,100 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తే కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేసి తిరిగి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్‌లో అనేక అక్రమాలు, అవినీతి చోటు చేసుకుందని విమర్శించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి డిఎస్సీలో ర్యాంకు వచ్చినా అతనికి ఉద్యోగం ఇవ్వక పోవడం డిఎస్సీ అక్రమాలను ప్రభుత్వం అంగీకరించడమే అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్చి పోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో అమ్మఒడి రూ.13వేలు అందిస్తే మిగిలిన రెండు వేలు జగన్ ఖాతాలోకి వెళ్లాయని నాడు మాట్లాడిన నారాలోకేష్, ఎన్నికల ముందు నీకు 15, నీకు 15 అంటూ ప్రజలను మభ్యపెట్టి నేడు రూ.13వేలు మాత్రమే అందిస్తున్నారని, మరి మిగిలిన 2వేలు చంద్రబాబు ఖాతాలోకి వెళ్తోందా, నారాలోకేస్ ఖాతాలోకి వెళ్తున్నాయా అని ప్రశ్నించారు. అదే విధంగా డిఎస్సీ ఉద్యోగ నియామకాలపై చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సవాల్ విసిరారని, డిఎస్సీ నియామకాలతోపాటు రెండేళ్ల కూటమి పాలన దగ్గుపాటి అవినీతి అరాచకాలపై కూడా తాము కూడా చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రతిసవాల్ విసిరారు. మీడియా సమక్షంలోనైనా టవర్‌క్లాక్ వద్ద ప్రజల సమక్షంలో అయినా తాము సిద్ధమేనని స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాదాఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మణి రాయల్, నగర ఉపాధ్యక్షులు వినిత్, నగర ప్రధాన కార్యదర్శి మైయిను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ పుట్టినరోజు వేడుకలు



బుల్లెట్ రఫీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, జులై 29 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ పుట్టినరోజు వేడుకలు అనంత రూరల్ మండలంలోని టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బుల్లెట్ రఫీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్,లోనిపార్టీకార్యాలయంలో బుధవారం బుల్లెట్ రఫీ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ పుట్టినరోజు వేడుకలు మండల స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఘనంగానిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, బుల్లెట్ రఫీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అదేవిధంగా ఆయన కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతోఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆ దేవున్ని కోరుకోవడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ యాదవ సంఘంఅధ్యక్షుడు బిల్లా నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెలమంజునాథ్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పూత్తా ఎర్రి స్వామి, బద్దెల మహేష్, కుమ్మరకృష్ణ, కురుబ వెంకట రాముడు, దస్తగిరి, పోస వెంకట్ , కురుబ వీరేష్, పూత్తా రాజా, దేవరకొండ మహేష్, నిమ్మల రాజు, ఏకుల అంజి, అనిల్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు

### నాసిరకం సరుకులు కూరగాయలు పంపిణీ చేస్తున్న

# కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి

**అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త**



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు సంబంధించి అనంతపురం జిల్లాలో టెండర్లు చేసినటువంటి కొంతమంది కాంట్రాక్టర్లు అందరూ కుమ్మకై అధిక ధరలకు టెండర్లు వేసి తమకు నచ్చినట్టుగా ఇష్టానుసారంగా నాణ్యతలేని సరుకులు కూరగాయలు పంపిణీ చేస్తున్నారని జివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్ నాయక్, జిపి ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్‌లు పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ మా దృష్టికి వచ్చాయని, వారి తీరు మార్చుకోకుండా ఇలాగే పంపిణీ చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో ధనుంజయ నాయక్ జిల్లా అధ్యక్షులు తరుణ్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



షిర్డి సాయిబాబాను దర్శించుకుంటున్న ప్రజలు

**శింగనమల, జులై 29 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని దుర్గాంజినేయ స్వామి కొండపై నెలకొన్న సాయిబాబా ఆలయంలో బుధవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా భక్తులు మండల పరిధిలోని అనేక గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా షిర్డిసాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కులు తీర్చుకుని ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొని అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.

# డీఈఓ పోస్టు భర్తీలో అదే నిర్లక్ష్యం...!

*మొదటిపేజీ తరువాయి...*

అలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది.

**ఆగిన రూ.కోట్ల రూపాయల బిల్లులు :**

జిల్లా విద్యాశాఖ అధికారి రెగ్యులర్ లేదా ఎఫ్ఏసి అధికారి లేకపోవడంతో దాదాపు 4 నెలల నుండి పాఠశాలలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, చిక్కీల బిల్లులు ఆగిపోయాయి. అదేవిధంగా ఎండిఎం లో ఆయాలు, నైట్ వాచ్మెన్ల జీతాల బిల్లులు, పరీక్షల విభాగంలో డిసి,ఏసి బిల్లులు కూడా ఆగిపోయాయి. అంతేకాకుండా ఇతర ఫైనాన్స్ కు సంబంధించిన బిల్లులు కూడా ఆగిపోయాయి. ఎండిఎం విభాగంలో నలుగురు ఉద్యోగులకు కూడా మూడు నెలలుగా జీతాలు బిల్లులు కూడా ఆగిపోయాయి. అంతేకాకుండా ఆగస్టు 5 నుండి జరిగే టెట్ పరీక్షల నిర్వహణకు మెయింటినెన్స్ అమోంట్ డ్రా చేయడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**విద్యా సంవత్సరం ప్రారంభమైన కూడా:**

2026 27 నూతన విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమైంది. తాజాగా ఉద్యోగుల లోకల్, నాన్ లోకల్ సీనియర్ జాబితా తయారు, టీచర్ల సర్దుబాటు ప్రక్రియ, తల్లికి వందనం, షైనింగ్ స్టార్, ఇతర విద్యాశాఖ పథకాలు, కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. వీటిని నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారిదే. కానీ దాదాపు మూడు నెలలు గా రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారి లేకపోవడం, మరొక అధికారికి ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగించకపోవడం గమనార్హం.

**డీఈఓ పోస్టుకు ఇంటర్వ్యూలు :**

మే 24 నుండి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ఆ పోస్ట్ కోసం పలువురు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది. అందులో అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి 1 గా పనిచేస్తున్న మునీర్ ఖాన్, కర్నూలు జిల్లా డైట్ కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ లెక్చరర్ అయూబ్ ఖాన్, శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ యాడ్ లాజర్, నంద్యాల జిల్లా ఏడి సుధాకర్ రెడ్డి, కర్నూలు జిల్లాలో మరొక ఏడి తో పాటు మరికొందరు ఉన్నారు. అయితే తాజాగా విద్యాశాఖ కమిషనర్ డీఈఓ పోస్టు కోసం బీఈడీ అర్హత ఉన్న ఏడీలు, డైట్ లెక్చరర్స్ ను పిలిచి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు దాదాపు 16 మంది హాజరయ్యారు. అందులో పైన పేర్లు ఉన్న నలుగురు ఏడిలతో పాటు మరికొందరు కూడా ఉన్నారు. ఈ ఇంటర్వ్యూలు నిర్వహించి కూడా దాదాపు వారం పైన అవుతుంది. కానీ ఇప్పటికీ డీఈఓ పోస్టు ను భర్తీ చేయలేదు. కనీసం ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్పందించి వెంటనే డీఈఓ పోస్టు ను భర్తీ చేయాలని విద్యాశాఖ ఉద్యోగుల తో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. అయితే దీనిపై విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# రాష్ట్రంలోని కరువు మండలాలు ప్రకటించాలి

*మొదటిపేజీ తరువాయి...*

దెబ్బతిన్నాయని వివరించారు.ప్రత్యామ్నాయ పంట విత్తనాలను రైతులకు 100 శాతం ఉచితంగా పంపిణీ చేయాలని, అన్ని పంటలకు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలని, పంటల బీమా గడువును ఆగస్టు 31 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పంట రుణాలను మాఫీ చేయడం, 50 ఏళ్లు దాటిన ప్రతి రైతుకు నెలకు రూ.10 వేల పింఛన్ ఇవ్వడం, రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడం, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి రుణాలు, సబ్సిడీలు అందించడం, సాగునీటి కాలువల పునరుద్ధరణకు రూ.10 వేల కోట్లు కేటాయించడం, బ్యాంకుల రుణ ఒత్తిడిని నిలిపివేయడం, ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించడం, పశుగ్రాసం, మంచినీటి సరఫరా కల్పించడం, వ్యవసాయ ఇన్‌పుట్‌ల ధరలు తగ్గించడం, పొగాకు రైతులకు మద్దతు నిధి, రొయ్యలకు కనీస మద్దతు ధర నిర్ణయించడం, ఎరువుల యాప్‌ను రద్దు చేయడం వంటి 14 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అత్యవసరంగా అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తన లేఖలో కోరారు.

# .... ముదిగల్లుకు మరింత అభివృద్ధి



విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వాళ్లు పరామర్శిస్తున్న దృశ్యం

*మొదటిపేజీ తరువాయి...*

డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసి గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని వివరించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, అందులో భాగంగానే ముదిగల్లును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోహిత్ అనే బాలుడిని ఎమ్మెల్యే పరామర్శించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలుడి తండ్రి మారుతికి వైద్య ఖర్చులకోసం రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కరణం రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గొల్ల లక్ష్మీదేవి, మాజీ చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు బీకే గోవిందప్ప, తలారి సోము, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాదినేని మురళి, ఊటంకి రామాంజనేయులు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శాకాంబరిదేవి అలంకరణలో గంగమ్మతల్లి

**తాడిపత్రిఅర్బన్, జూలై 29 ప్రభాతవార్త**



గంగమ్మతల్లిని కూరగాయలతో అలంకరించిన దృశ్యం

తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామంలో వెలసిన గంగమ్మతల్లి బుధవారం శాకాంబరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసం పౌర్ణమిని పురస్కరించుకుని వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు, ధనధాన్య సంవృద్ధితో ప్రజలకు అయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని లోకకళ్యాణార్థం అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించారు. ఉదయం అర్చకులు మురళీ కృష్ణ అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో విశేషంగా శాకాంబరిదేవిగా అలంకరించి శ్రీచక్ర కుంకుమార్చనలు, మహామంగళ హారతి, తదితర పూజలను ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# రుక్మిణీ సమేత పాండురంగ స్వాముల రథోత్సవం

**- స్వాముల వారిని దర్శించుకున్న టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్**

**- భక్తుల కోలాహల మధ్య ఉట్లపరుష**



రథోత్సవాన్ని లాగుతున్న టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, జులై 29 ప్రభాతవార్త**

శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం శ్రీ విఠోబ స్వాముల బ్రహ్మోత్సవాల్లో బాగంగా శ్రీ భావసార క్షత్రీయ, శ్రీరంగ సుభేఫిర్కా వారి ఆధ్వర్యంలో బుధవారం రుక్మిణీ సమేత పాండురంగ స్వాముల రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రత్యేక పూజలను చేపట్టగా ఆలయ కమిటి వారు సన్మానించిన అనంతరం గుమ్మ నూరు ఈశ్వర్ రథాన్ని లాగుతూ రథోత్సవాన్ని ప్రారంభించారు. మేళతాలాలు, డప్పు వాయి ద్యాలతో రుక్మిణీ సమేత పాండు రంగ



ఉట్లు పగులగొడుతున్న దృశ్యం

స్వాముల వారిని పురవీధుల్లో ఊరేగించిగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు నృత్యాలను చేస్తూ గేయాలను ఆలపించటం పలువురిని ఆకట్టుకుంది. ప్రతిఏటా ఆశాడ మాసంలో పౌర్ణమి రోజున ఇక్కడ ఉట్లు కొట్టడం భావసార క్షత్రియ కులస్థుల ఆచార వ్యవహారాల్లో ఒక ప్రక్రియగా కొనసాగుతోంది. మహారాష్ట్రలోని పండరీపురం, ఆంధ్రప్రదేశ్‌లోని పామిడిలో పౌర్ణమి రోజున ఉటతేరు ఉత్సవాలను భావసార క్షత్రీయులు ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి అంగదాల క్రిష్టయ్య, టిడిపి నాయకులు, అర్చకులు, ఆలయ సిబ్బంది భావసార క్షత్రీయులు పాల్గొన్నారు.

### యాక్సిడెంట్లో గాయపడిన దైవ సేవకురాలకు

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, జులై 29 ప్రభాతవార్త**

యాక్సిడెంట్‌లో గాయపడినదైవజనురాలకు వైద్య సహాయము అందజేత అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పి. మార్క్, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి.మనష్షే , ట్రెజరర్ పాస్టర్. కె.జీవన్‌బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్ జాషువా జహంగీర్, పాస్టర్. శాంతవర్ధన, అసోసియేషన్ సభ్యురాలు ప్రతిభ మనోహరి సువార్తికురాలు కి యాక్సిడెంట్ జరిగి కాలర్ బోన్ విరిగి అనంతపురం శ్రీనివాస్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఉన్నారు. వీరిని దర్శించి స్వస్థత కొరకు ప్రార్థించి, వైద్య సహాయము నిమిత్తము రూ. 10 వేలు సహాయము అందజేశారు. ఆర్థికముగా సహకరించిన అసోసియేషన్ సభ్యులను దేవుడు దీవించును గాక. అనంతపురం డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులకు యేసుక్రీస్తు నామములో శుభములు తెలియజేస్తున్నా మన్నారు.

# గురుపౌర్ణమి వేడుకలు



**పామిడి, జులై 29 ప్రభాతవార్త**

గురుపౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గురుపౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం, పెన్నానదిలో వెలసిన శిరిడీ సాయి బాబా, అంబాభవాని, శ్రీ సాయిబాబా దేవాలయాల్లో స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు పూజలను చేపడుతూ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. అత్యంత పవిత్రమైన గురు పౌర్ణమి రోజున శిష్యులు తమ గురువుల పట్ల ప్రేమను, భక్తిని వ్యక్తపరుస్తూ తమకు ఎటువంటి షరతులు లేకుండా ప్రేమతో కూడిన ఆశీస్సులను బహుమానాలుగా ఇచ్చినందుకు గురువులకు కృతజ్ఞతలు తెలియజేయటం జరుగుతుందని తెలిపారు.

# షిర్డీసాయిబాబాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ



మాజీ ఎమ్మెల్యే జొన్నల గడ్డపద్మావతిని సత్కరిస్తున్న మహిళలు

**బుక్కరాయసముద్రం జూలై 29 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్ట పై వెలసిన శ్రీ షిర్డిసాయిబాబాను బుదవారం గురుపౌర్ణమి సందర్బంగ శింగనమల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి.వేద ఆశీర్వచనాలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలవాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రజలందరికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ షిర్డీ సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ **I, G.Narasimha Raju S/o.** G.Gurudas R/o D.No.5-96 Venkatapuram, Bukkaraya Samudram, Anantapuramu Dist. A.P. Changed My Name as **Jakkala Narasimha Raju** for all Records Purpose.

★ **I, Rashineni Nag Raju** S/o. Rasineni Ananda R/o 10/223, Virupaksheshawara Nagar, B.K. Samudram, Anantapur, A.P. Changed My Name as **Rasineni Nagaraju** for all Records Purpose.

★ **I, Shaik Tarimala Hasifa Vali** S/o. Shaik Haji Basha R/o 1/161-5, Kota Veedhi, Yadiki, Anantapur, A.P. Changed My Name as **Shaik Hasif Vali** for all Records Purpose.

★ **I, Boya Raja Ramesh** S/o. Boya Obanna R/o D.No. 2/18, Y.Kottapalli, Atmakur, Anantapuramu, Dist. A.P. Changed My Minor Child's Name from **Boya Maharshi** to **Boya Manvith** for all Records Purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఆలస్యం కాకుండా సకాలంలో పాఠశాలకు చేరేందుకే గ్రామీణ విద్యార్థులకు సైకిళ్లు

- విద్యార్థుల భవిష్యత్తే నా లక్ష్యం : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు
- రెండో రోజు కూడా గ్రామీణ విద్యార్థులకు ఘనంగా సైకిళ్ల పంపిణీ




ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు , సైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు.

**కళ్యాణదుర్గం, జూలై 29 ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ప్రతిరోజూ ఎంతో దూరం కాలినడకన పాఠశాలకు వస్తూ పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన తర్వాతే సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. సమయానికి పాఠశాలకు చేరుకోలేక చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో, ఎస్సార్సీ నిర్మాణ సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం ముదిగల్లుగ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులకు రవాణాసౌకర్యం లేకపోవడం వల్ల ప్రతిరోజూ ఆలస్యంగా పాఠశాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, అలాంటిఇబ్బందులు వారి చదువుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా సైకిళ్లను అందిస్తున్నట్లు తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమ్మ ఒడి పథకాన్ని అందరికీ ఇస్తామని ప్రకటించి, చివరకు ఒకరికే పరిమితం చేసి ప్రజలను నమ్మకద్రోహం చేసిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి విద్యార్థి కుటుంబాలకు అండగా నిలిచిందని చెప్పారు. విద్యతో పేదరికాన్ని కూడా జయించవచ్చని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కరణం రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్లు బీకే గోవిందప్ప, తలారి సోము, మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ, మండల విద్యాశాఖ అధికారులు విజయకుమారి, బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

- పదవ తరగతిలో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో 100 ఉత్తీర్ణత కావాలి - నాడునేడు కార్యక్రమం ద్వారా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ జులై 29 ప్రభాతవార్త**
జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వెల్ఫేర్ సెక్టార్ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఇందులో ముఖ్యంగా వసతి గృహాలలో టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ నాడునేడు కార్యక్రమం కింద పెండింగ్లో ఉన్న అదనపు తరగతి గదులు నిర్మాణం వంటి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులతో 100 ఉత్తీర్ణత సాధించే విధంగా ఇప్పటి నుంచే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, కేజీబీవీ లలో స్ఫూర్తి, దీప్తి, ప్రగతి, ఉన్నతి అనే కార్యక్రమం ద్వారా 40 లోపల మార్కులు వచ్చిన విద్యార్థినులకు మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా వీరికి మంచి విద్యనందించి 60, 70 శాతం మార్కులు సాధించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శైలజ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యవిమర్శ శాస్త్రస్థాయికి ఎదుగుతుంది : ఆచార్య రాచపాలెం

**అనంతపురము, జులై 29 (ప్రభాత వార్త బ్యూరో)**
నిరంతర పరిణామక్రమంలో సాహిత్యవిమర్శ కూడా శాస్త్ర స్థాయికి ఎదుగుతుందని కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డుగ్రహీత, ఏపీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు, సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కొడవటిగంటి కుటుంబరావు చెప్పినట్లు మంచి సమాజం ఏర్పడాలంటే మంచి సాహిత్యం రావాలని, మంచి సాహిత్యం రావాలంటే మంచి విమర్శ రావాలన్నారు. సాహిత్య విమర్శ కూడా విమర్శకు గురి కావాలని ఆయన పేర్కొన్నారు. ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం నిర్వహించిన అంతర్జాల సాహిత్య సదస్సుకు రాచపాలెం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు సాహిత్య విమర్శ "నాడు నేడు" అనే అంశంపై ఆయన లోతైన ప్రసంగం చేశారు. "నెలనెలా తెలుగు వెన్నెల" పేరుతో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం నిర్వహిస్తున్న "సాహిత్య వేదిక" ఈనెల 228 వ సదస్సు ఘనంగా సాగింది. టెక్సాస్ సంఘం అధ్యక్షులు మాధవి లోకిరెడ్డి, సమన్వయకర్త దయాకర్ మాడ కార్యక్రమాన్ని చాలా చక్కగా సమన్వయం చేశారు. మాతృభాషను అభిమానించి, తెలుగు సాహిత్యాన్ని ఆస్వాదించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆచార్య రాచపాలెం మాట్లాడుతూ, సమాజం సాహిత్యం సాహిత్య విమర్శ మధ్య విడదీయరాని సంబంధం ఉందన్నారు. సాహిత్యానికి జన్మస్థానం గమ్యస్థానం సమాజమే అని రారా అన్నారని, సాహిత్య విమర్శకు కూడా జన్మస్థానం గమ్యస్థానం సమాజమే అని రాచపాళెం అన్నారు. సాహిత్యంలోనూ, సమాజంలోనూ విమర్శ అనేది ఒక ప్రజాస్వామిక ప్రక్రియ అన్నారు. సాహిత్య విమర్శ ఎంతో గొప్పదని ఆచార్య రాచపాలెం అభిప్రాయపడ్డారు. తెలుగులో సాహిత్య విమర్శ నిరంతరం ఎదుగుతూ, జాగరూకతతో ఉందన్నారు. పరిణామక్రమంలో విమర్శ కూడా శాస్త్రస్థాయికి చేరుకుంటూ ఉందన్నారు. సాహిత్య విమర్శ భారతీయ భాషల్లో ఆధునిక ప్రక్రియ అన్నారు. ప్రాచీన కాలంలో ప్రత్యేక ప్రక్రియగా లేకపోయినా, విమర్శ అవసరాన్ని తిక్కన గుర్తించారని తెలిపారు. సాహిత్య విమర్శను సంప్రదాయ, ఆధునిక విమర్శగా రెండురకాలుగా విభజించుకోవచ్చన్నారు. అనేకపత్రికలు సాహిత్య విమర్శను ఎంతగానో ప్రోత్సహించాయన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి రాసిన "కవిత్వతత్వ విచారం" గ్రంథం ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు పరిణతరూపమన్నారు. సామాజిక, సాహిత్య చరిత్రలు కలిసి పయనిస్తాయని కట్టమంచి రాశాడన్నారు. కవిత్వంలో వస్తువు, శిల్పం రెండూ ముఖ్యమని, పాత్రలు సహజంగా ఉండాలని చెప్పారు. పింగళి సూరన తర్వాత, ఆధునిక సాహిత్య విమర్శకు గొప్ప ప్రేరణ వేమన అని రాచపాలెం అన్నారు. ప్రాచీన తెలుగు కవిత్వంలో శిల్పరహస్యాలను విశ్వనాథ సత్యనారాయణ విశ్లేషించారన్నారు. అభ్యుదయ కవిత్వం మొదలైనప్పుడే, అభ్యుదయ సాహిత్య విమర్శ మొదలైందన్నారు. తెలుగు సాహిత్య విమర్శ సంఘర్షిస్తూ ముందుకు సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం అధ్యక్షులు మాధవి లోకిరెడ్డి, సమన్వయకర్త దయాకర్ మాడ, ప్రముఖ ప్రవాస భారతీయులు మెట్టుపల్లి జయదేవ్, వెంకట్ కొత్తూరు, నిడిగంటి గోవర్ధన్ రావు, మోపిదేవి ఆది, లెనిన్, డాక్టర్ ఉమాదేవి, చంద్రమోళి రెడ్డి, ప్రముఖ కవులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

## విఐఎఫ్ఎ సౌత్ జోన్ తైక్వాండో నేషనల్ లెవెల్ ఛాంపియన్ షిప్ 2026లో గోల్డ్ మెడల్



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త**
స్థానిక మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థి సయ్యద్ లుక్మాన్ ఈ నెల 26వ తేదీన గుండురావు స్పోర్ట్స్ కాంప్లెక్స్, మల్లేశ్వరం, బెంగళూరు, కర్ణాటకలో విఐఎఫ్ఎ సౌత్ జోన్ తైక్వాండో నేషనల్ లెవెల్ ఛాంపియన్ షిప్ 2026లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఇందుకు గాను సాయి విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం క్రీడా ఉపాధ్యాయుడు శాంత రాజు లుక్మాన్‌కు అభినందనలు తెలియజేశారు. లుక్మాన్ తల్లిదండ్రులు తమ పుత్రుడిని చదువులోనే కాకుండా క్రీడల్లోను పాల్గొనేందుకు ప్రోత్సహించిన సాయి విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోంది

- ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జులై 29 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్లపాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటి కార్యక్రమంలో భాగంగా బుధవారం కదిరి పట్టణంలో 29వ వార్డులో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరించి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టి, సమర్థ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు పోతోందన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించడం, యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించడం, మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తోందన్నారు. ప్రజల ఆంక్షలకు అనుగుణంగా ప్రతి గ్రామం, ప్రతి వార్డు అభివృద్ధి లక్ష్యంగా, కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకై ఇంటింటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి....

జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే..



పార్టీ శ్రేణులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

**అనంతపురం క్రైమ్ జూలై 29 ప్రభాతవార్త**
మనం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమన్వయకమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపు కోసం తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి పలు కీలక సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి కార్యకర్త, నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. ఇటీవల జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేయడంలో బీఎల్‌ఏ లు చాలా కీలకంగా వ్యవహరించారన్నారు. అదే తరహాలోనే ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని తీసుకోవాలన్నారు. ఇందులో కూడా బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర ఉంటుందన్నారు. త్వరలోనే హౌసింగ్, టిడ్కో ఇళ్ల సమస్యలను పరిష్కరిస్తున్నామని.. దీనిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇప్పటికే మూడు రోజులుగా కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు. మిగిలిన 42రోజులు కూడా ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొనాలన్నారు. జిల్లా కార్యవర్గం కూడా చురుగ్గా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పర్యవేక్షించాలి

-స్వచ్ఛమైన అనంతపురం నిర్మాణానికి సహకరించాలి-జిల్లా కలెక్టర్



అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న కలెక్టర్

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త**
నగరపాలక సంస్థకు చెందిన అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కేంద్రం పనితీరును పరిశీలించారు. నగరంలోని సీసీ కెమెరాలు, కంప్యూటర్ వ్యవస్థలు, జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా వాహనాల పర్యవేక్షణ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ నగరపాలకసంస్థకుచెందిన అన్ని వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా చూసి, సాంకేతిక లోపాలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పారిశుధ్య పనులు, చెత్త సేకరణ, వాహనాల కదలికలు తదితర పౌర సేవలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి, లోపాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు చెత్తను రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంతరావును ఆదేశించారు. నగర పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, స్వచ్ఛమైన అనంతపురం నిర్మాణానికి నగర ప్రజలందరూ నగరపాలక సంస్థకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంతరావు, ఎస్.ఈ రాజశేఖర్, సిబ్బంది, అసిస్టెంట్ ఇంజనీర్లు నవీన్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొడిగించిన పంటల బీమా ప్రీమియం

**చెన్నేకొత్తపల్లి, జులై 29 ప్రభాతవార్త**
పొడిగించిన పంటల బీమా ప్రీమియంను రైతులందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలియజేశారు, చెన్నేకొత్తపల్లి మండలంలో పంటలు సాగు చేసిన ప్రతి రైతు తమ పంటలకు బీమా చేయించుకోవాలన్నారు. వాతావరణ భీమా పథకం కింద వేరుశనగ,బత్తాయి, దానిమ్మ, టమోటా, పత్తి అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద కంది, మొక్కజొన్న, రాగి, ఆముదం పంటలకు ఈ నెల 31 వరకు అలాగే వరి పంటకు మాత్రమే ఆగస్టు 15 వరకు ప్రభుత్వం గడువును పొడిగించిందని తెలిపారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ సూచించారు.

## పేద విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి

భవిష్యత్తులో కుటుంబాలకు మీరే ఆధారం కావాలి: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూలై 29 (ప్రభాతవార్త)**
పేదకుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి, భవిష్యత్తులో తమకుటుంబాలకు ఆధారంగా నిలవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. రాయదుర్గం 16వ వార్డ్ పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రంక్ బాక్సులు, బూట్లు, నైట్ డ్రెస్‌లు, బెడ్‌షీట్లు, స్వెటర్లు తదితర వస్తువులను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు నాణ్యమైన వస్తువులను అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. విజ్ఞానవంతమైన, విద్యావంతమైన సమాజాన్ని నిర్మించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని తమ జీవితాల్లో మంచి మార్పు తీసుకురావడంతో పాటు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలందరిలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కాలవ వారికి శుభాకాంక్షలు, ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వసుంధర దేవి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, సంపత్ కుమార్, అగ్రహారం కిరణ్, పరిశీలకులు గురప్ప, కన్వీనర్ పోరాళ్ల పురుషోత్తం, హనుమంతు, పూజారి శివ, ఎల్లప్ప, ఇనాయత్, కొండాపురం శ్రీనివాసులు, కొండాపురం శ్రీరాములు, డబ్బిడి శివ,పాల్గొన్నారు.

## గురువులపట్ల భక్తి, గౌరవం, కృతజ్ఞత కలిగి ఉండాలి

- ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్ర మహాస్వామి - గవిమఠ సంస్థానంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు - మఠానికి ఉత్తరాధికారి చేసిన సేవలను కొనియాడిన భక్తులు




గవిమఠం సంస్థానం తొలి పీఠాధిపతికి పూజల అనంతరం భక్తులకు సందేశమిస్తున్న ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి , ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామిను సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త**
గురువులపట్ల భక్తి, గౌరవం, కృతజ్ఞత కలిగి ఉండాలని అదే మనం గురువులకు ఇచ్చే గురుదక్షిణ అని గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్ర మహాస్వామి అన్నారు. పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో బుధవారం సాయంత్రం గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు. తొలుత గవిమఠ సంస్థానం వ్యవస్థాపకులు జగద్గురు కర్ణ కరిబసవరాజేంద్రస్వామి జీవి సమాధికు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవలే శివైక్యం పొందిన 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి సమాధికు పూజలు చేసి మంగళహారతి నిర్వహించారు. వేదికపై తొలి పీఠాధిపతి చిత్రపటం, ఉత్సవమూర్తిను ఉంచి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్ర మహాస్వామి మాట్లాడుతూ జ్ఞానాన్ని ప్రసాదించి, అజ్ఞానాంధకారాన్ని తొలగించి సన్మార్గంలో నడిపించే గురువుకు కృతజ్ఞతలు తెలుపుకోవడమే గురు పౌర్ణమి అని హిందూ సనాతన ధర్మంలో ఇది అత్యంత పవిత్రమైన పర్వదినమన్నారు. గురు పౌర్ణమిను వ్యాస పౌర్ణమి అని కూడా అంటారని ఆయన జయంతిని కూడా ఈరోజు నిర్వహించుకుంటామన్నారు. వేద వ్యాసుడు వేదాలను విభజించి మహాభారతం, అష్టాదశ పురాణాలను రచించి భారతీయ సంస్కృతిలో ఆదిగురువుగా కొలవబడుతున్నారని వివరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. అధ్యాత్మికంగా భక్తులకు, మఠానికి ఉత్తరాధికారి ఎంతో సేవ చేశారని కొనియాడుతూ ఆయన మఠం బాధ్యతలను తీసుకొని అభివృద్ధి చేయాలని తామందరం మీ వెంటనే నడుస్తామని ఉత్తరాధికారిను వీరశైవ, జంగమ సంక్షేమ సంఘాల బాధ్యులు కోరారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామిను ఆయా సంఘాల బాధ్యులు, భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ, జంగమ సంక్షేమ సంఘాల బాధ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- సాయి నామస్మరణతో పోటెత్తిన బాబా ఆలయాలు



శ్రీషిరిడిసాయిబాబాను అలంకరించిన దృశ్యం



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూలై 29 ప్రభాతవార్త**
తాడిప త్రి పట్టణంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో బుధవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని శివాలయం వీధిలో వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో ఉదయం కాకడహారతి, మహాన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకము, వివిధ రకముల ఫలములచే అభిషేకము, మహాపూర్ణాహుతి, మహామంగళహారతి, బ్రాహ్మణ ఆశీర్వచనము, శ్రీసాయి సత్యవ్రతము, ధార్మిక ఉపన్యాసాలు, సాంస్కృతి కార్యక్రమాలు సాయంత్రం సాయి బాబా పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు రాఘవస్వామి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు. అలాగే సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయిమందిరంలో సాయినాథునికిఅర్చకులు మారుతి ప్రసాద్‌శర్మ అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి సాయి బాబాను దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే టైలర్స్ కాలనీలోని బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కాకర్ల రంగనాథ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా గన్నెవారిపల్లికాలనీలోని సాయిబాబా ఆలయంలో మాజీ సర్పంచు చింబిలి వెంకటరమణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే నందలపాడులోని సాయిబాబా ఆలయం, తాడిపత్రి మండలం సజ్జలదిన్నెలో వెలసిన సాయినాథుని ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే పెద్దఎత్తున భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయినామస్మరణతో బాబా ఆలయాలు పోటెత్తాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గ్రామీణ విద్యార్థుల్లో వెలుగులు నింపిన ప్రదీప్ శాస్త్రి

ఆత్మ నిర్భర్ భారత్ గౌరవ పురస్కార్ ప్రదానం



అవార్డు అందుకుంటున్న ప్రదీప్ శాస్త్రి

**హిందూపురం, జులై 29 ప్రభాతవార్త**
గ్రామీణ విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపేందుకు కంకణం కట్టుకొని ఎన్నో వ్యయ ప్రయాసల నోర్చి విజయవంతంగా విద్యా బోధన అందిస్తున్న ప్రదీప్ శాస్త్రి అనే యువకుడి సేవలను మెచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ గౌరవ్ పురస్కారాన్ని అందజేసి సముచితంగా సత్కరించింది. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక సరిహద్దు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హిందూపురం మండలం సంతేబిదనూరులో గ్రామానికి చెందిన డా. పిఎన్ ప్రదీప్ శాస్త్రి పౌరోహిత్యం వృత్తిని నిర్వహిస్తూ శ్రీ భారతాంబ సాంస్కృతిక, విద్య సేవా సంస్థను 2019 లో స్థాపించారు. నాణ్యత కలిగిన విద్యను గ్రామ పిల్లలకు అందించాలని లక్ష్యంతో సొంత వ్యయంతో నలుగురు టీచర్లను ఏర్పాటుచేసి సాయంత్రం పూట దాదాపు 150 మంది విద్యార్థులకు ట్యూషన్ చేస్తూ కంప్యూటర్ కోచింగ్ ఇస్తున్నారు. 2023 లో జిల్లా కలెక్టర్ ద్వారా సంస్థ ప్రారంభించి ట్యూషన్ తో పాటు ఇతర సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. యోగా క్యాంప్స్, కంప్యూటర్ శిక్షణ అందించి మండల, జిల్లా స్థాయి పోటీల్లో పిల్లలను తీసుకెళ్లారు. ప్రాజెక్టు వర్క్ చేసుకోవడానికి పది కంప్యూటర్లు, స్కానర్, ప్రింటర్ మొదలగు ఆధునిక వసతులను కూడా విద్యార్థులకు ఏర్పాటు చేయడం విశేషం. మెరిట్ విద్యార్థులకు కాలేజీ ఫీజు, వారికి కావాల్సిన పుస్తకాలు సదుపాయాలు కల్పిస్తున్నారు. గ్రామంలో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరానికి సంస్థ తరఫున 3 కంప్యూటర్లు విరాళంగా అందించి ఉదారత్వాన్ని చాటుకున్నారు. వృత్తిపరంగా పౌరోహిత్యం చేస్తూ గ్రామీణ పిల్లల చదువు అభివృద్ధి కోసం మార్గదర్శకులు నిరంతరం సేవలు అందిస్తున్న ప్రదీప్ కు వివిధ సంస్థలు అనేక అవార్డులు, సర్టిఫికేట్లు ప్రదానం చేశాయి. ఇటీవల విద్య, సమాజ సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం వరల్డ్ చారిటీ ఫౌండేషన్ ఆత్మనిర్భర్ భారత్ గౌరవ సమ్మాన్, సేవారత్న అవార్డును ప్రదానం చేశాయి. ఈనెల 26న బెంగళూరు గాంధీభవనం లో పురస్కారం అందుకుని సమాజానికి ఆదర్శంగా నిలిచారు.